పరిశుభ్రతతో ఆరోగ్యం.. గౌరవం..!

ప్రజల భాగస్వామ్యంతోనే 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ రాజాబాబు

మిగతా 3

మనసులో మాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం

ఆదివారం 17 మే 2026 పేజీలు : 8

బీడు భూములన్ని సాగులోకి

- జలధార జలహారతిపై ప్రత్యేక కథనం -

బాపట్ల మే 16 మనసులో మాట: జలధార జలహారతి" కార్యక్రమంతో బీడు భూములన్ని సాగులోకి వస్తున్నాయి. దశాబ్దాలుగా నిరుపయోగంగా మారిన భూములన్ని సస్యశ్యామలం కానున్నాయి. ఆయకట్టు చివరి భూములకు నీరంధించే బృహత్తరమైన ప్రక్రియ సాకారం కానుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో నిస్తేజంగా ఉన్న రైతుల మోమున ఆనందం వెల్లి విరుస్తోంది. ఒకప్పుడు కళ్ళముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేని నిస్సహాయ స్థితి వారిది. ఇప్పుడైతే అచేతనంగా నిలిచే పరిస్థితిని అధిగమిస్తూ రైతన్నలు సాగుకు సమాయత్తమవుతున్నారు. దశాబ్దాలుగా ఒట్టి పోయిన ఆయకట్టు చివరి భూములు ఇప్పుడు కలకలలాడనున్నాయి.

వర్షం నీరు భద్రం:

వర్షం నీటిని భద్రం చేయడానికి జలధార జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంతో వందరోజుల ప్రణాళికలను రూపొందించింది. వర్షాలు కురిస్తే ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని నిర్ణయించింది. మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామంలో సామాజిక ఫీడర్ కాల్వను ఎంపిక చేసింది. పనులు చేపట్టాలని నిర్ణయించడంతో గ్రామంలో రైతులు ముందుకు వచ్చారు. రానున్న వర్షపు నీటిని భద్రం చేయాలని కాల్వ పునరుద్ధరణ పనులు చేపట్టారు. సాగు నీరు దిగువకు విడుదలయ్యేలా పూడికతీత పనులు చేపట్టారు. రైతులంతా - మిగతా వార్త 3లో



మాకు ఎంతో సంతోషం

రామాంజనేయులు, రైతు,
ఇసుక దర్శి గ్రామం, మార్టూరు మండలం

ప్రభుత్వం చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమంతో బీడు భూములు సాగులోకి వస్తున్నాయని ఎంతో ఆనందంగా ఉంది. ఈ కాల్వ పునరుద్ధరణ పనులు చేయడం ద్వారా ఇంతవరకు నీరు అందని పొలాలకు సమృద్ధిగా నీరు అందించవచ్చు. దిగువలో ఉండే పొలాలన్ని సాగు చేసుకోవడానికి ఎంతో వీలు కలుగుతుంది. అందుకే రైతులంతా కలిసి వచ్చారు. ఈ పనులతో సాగునీరు లేదని దిగులు రైతుల్లో ఉండదు. అందుకే రైతులంతా ఆనందంగా ఉన్నారు.



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

మిగతా 3

సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన

-రూ.33 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైపుల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

మిగతా 3

తీవ్ర ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్

బాపట్ల మే 16 మనసులో మాట: బాపట్ల జిల్లాలో రానున్న ఐదు రోజులపాటు తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హీట్ ఇండెక్స్ ఫోర్‌కాస్ట్ అడ్వైజరీ ప్రకారం జిల్లాలోని 20 - మిగతా వార్త 3లో

మంత్రి డా.స్వామితో ప్రకాశం, నెల్లూరు టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు మర్యాదపూర్వక భేటీ

ప్లాస్లిక్ భూతాన్ని తరిమి..

- భావితరాలకు ఆరోగ్యానిద్దాం-

- శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు

ఒంగోలు మే 16(మనసులోమాట).. మన ఇంటి నుంచి, మన నగరం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జనార్దన్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యానికి మరియు పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు.గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని జనార్దన్ తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి , గోపాలపురం శాసనసభ్యులు వెంకట రాజు , కమిషనర్ వెంకట కృష్ణయ్య , కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సినీ దర్శకత్వ శిక్షణలో ఇద్దరు దర్శకులుగా ముందంజ

తెనాలి మే16(మనసులో మాట).. సినీ నటన దర్శకత్వ శిక్షణలో ఇద్దరు అభ్యర్థులు దర్శకత్వశీ చేయడానికి ముందుకొచ్చారని మా ఏపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.3 రోజుల ఉచిత సినీనటన శిక్షణ తరగతుల వర్క్ షాప్ కు హాజరయిన విశాఖపట్నంకు చెందిన శకనాల చంద్ర శేఖర్,నరసాపురంకు చెందిన నాగశ్రీలు దర్శకులుగా ముందుకురావడం పట్ల మా ఏపి సంతోషాన్ని వ్యక్తం చేస్తోందన్నారు.ముందుగా బెల్లంకొండ వెంకట్, నాగశ్రీ, అలపర్తి వెంకటేశ్వరరావు, నటిస్తున్న సన్నివేశాన్ని శిక్షణలో భాగంగా చిత్రీకరించారు.శనివారం శిక్షణ తరగతుల్లో లాంగ్ షాట్స్, లోబేస్, కౌంటర్ క్లోజు, రియాక్షన్ షాట్ నటులు కెమెరాను ఎలా పేస్ చేయాలో నేర్పించి ప్రదర్శన కూడా చేయించినట్లు దిలీప్ రాజా చెప్పారు.శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు ఆదివారం సర్టిఫికెట్లను అందిస్థామన్నారు.

దండమూడి వీఆర్ఏను విధుల నుండి తొలగించాలి

- ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ

చిలకలూరిపేట మే 16 మనసులో మాట.. చిలకలూరిపేటరూరల్ మండలం దండమూడి గ్రామ వీఆర్ఏ తుమ్మలగుంట ఆనంద్ ను మండల తాసిల్దార్ హుస్సేన్ వెంటనే సస్పెండ్ చేయాలని. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య మాదిగ డిమాండ్ చేసినారు రూరల్ మండలం వేలూరు గ్రామనికి చెందిన బొంతాసలోమి ఇంటి స్థలమును అదే గ్రామానికి చెందిన వీఆర్ఏ తుమ్మలగుంట ఆనంద్ రెవిన్యూ డిపార్టుమెంటును అడ్డం పెట్టుకొని బొంత సలోమి స్థలాన్ని కబ్జా చేసి అదేమిటి అని స్థలం దగ్గరికి వెళ్లి ప్రశ్నించిన బొంత సలోమిని దుర్భసలాడి ఆమెపై దాడి చేసిన వీఆర్ఏ వారి కుటుంబ సభ్యులపై చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినదని,దానిలో భాగంగా బొంత సలోమి వారి కుటుంబ సభ్యులు, వేలూరు గ్రామ పెద్దలు, ఎంఆర్పిఎస్ఎస్ కమిటీతో కలిసి చిలకలూరిపేట తాహ సిల్దార్ ను కలసినా స్థలాన్ని కబ్జా చేసి రెవెన్యూ డిపార్ట్మెంట్ పేరుతో బెదిరింపులకు, దాడులకు పాల్పడుతున్న తుమ్మలగుంట ఆనంద్ పై విచారణ జరిపి ఆయనను వెంటనే నిధుల నుంచి సస్పెండ్ చేయాలని మండల తాసిల్దార్ కు ఎమ్మార్పీఎస్ఎస్ కమిటీ ద్వారా వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన తాసిల్దారు మాట్లాడుతూ విచారణ జరిపి నర్సాపేట ఆర్డీవో దృష్టిలో పెట్టి అతనిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఒక ఉన్నతమైన రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తూ ఎవరికైనా సమస్య వస్తే రెవెన్యూ డిపార్ట్మెంట్ ని ఆశ్రయిస్తారు అలాంటి రెవిన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ స్థలాలు కబ్జాలు చేస్తూ అడిగిన వారిపై ముసలమ్మ అని చూడకుండా దాడి చేయడం ఇలా రెవెన్యూ పేరు అడ్డుపెట్టుకొని కబ్జాలకు దాడులకు పాల్పడుతున్ దండమూడి గ్రామ వీఆర్ఏ తుమ్మలగుంట ఆనంద్ పై శాఖ పరమైన చర్య తీసుకుని ఆయన వెంటనే సస్పెండ్ చేయాలని నిధుల నుంచి తప్పించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని వీఆర్ఏ ఆనంద్ ను సస్పెండ్ చేసిందాకా ఎమ్మార్పీఎస్ఎస్ బొంత సలోమి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంత సలోమి బొంత వేణు వేలూరు గ్రామ పెద్దలు మరియు ఎమ్మార్పీఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కేసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో హోరా హోరీగా సెమీఫైనల్ మ్యాచ్

– సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు

తెనాలి మే16(మనసులో మాట).. కేబిఎస్ అండ్ కేవైఆర్ క్రికెట్ లీగ్ సీజన్ 11శనివారం సెమీ ఫైనల్ కి చేరుకుందని లీగ్ చైర్మన్ కావేటి వేణుగోపాల్ తెలియజేశారు. మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా తెనాలి పట్టణ సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు పాల్గొని మ్యాచ్ని ప్రారంభించారని అన్నారు. ఈసందర్భంగా తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉదయం నుండి స్థానిక ఎన్విఆర్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉదయం సూపర్ కింగ్స్ మరియు వింగ్స్ ఆఫ్ ఫైర్ తలపడగా సూపర్ కింగ్స్ విజయం సాధించిందని తెలియజేశారు. గెలిచిన టీంతో సాయంత్రం గుంటూరు మిర్చి టీమ్ తో సూపర్ కింగ్స్ సెమీఫైనల్ మ్యాచ్లో తలబడిందని ఎంతో చక్కగా క్రీడాకారులు ప్రతిభను కనబరిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని నేడు అంతకన్నా గొప్పగా 11వ సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం తో పాటు అద్భుతంగా మ్యాచులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్రవ్యాప్తంగా 8 టీంలు తలపడుతున్నాయని తెలియజేశారు.ఈ టోర్నమెంట్లో అందరి సహకారంతో విజయవంతమై ముందుకు సాగే విధంగా తోడ్పాటు ఇవ్వాలని కోరారు.

యువత పెద్ద ఎత్తున ఈ క్రికెట్ మ్యాచ్లో పాల్గొని వారి సత్తా చాటారని, ప్రతిభతో పాటు, సమయస్ఫూర్తిని కనబరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అన్నం సురేష్, బత్తుల శ్రావణ్, అచ్యుత వేణు, కంభం అనిల్, పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్ బాబు, కావేటి గోపి, తెనాలి పట్టణ కృష్ణబలిజ సంఘం సభ్యులు అన్నం రాజేష్ ,బత్తుల నరసింహ, ఎర్రంశెట్టి వేణు, చెన్నూరి రమేష్, కావేటి శ్రీను, కోల మని, టీమ్ కెప్టెన్లు కావేటి కిరణ్ కుమార్,చేన్నంశెట్టి ప్రదీప్, పసుపులేటి ప్రశాంత్, డిఎం వాసు, కావేటి యశ్వంత్, కృష్ణ బలిజ సంగీయులు కావేటి కళ్యాణ్, పారుపల్లి గణేష్, మోహన్ సాయి, ప్రసన్న, చింటూ, హేమంత్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఎండాకాలంలో తాగునీటి వృథాపై ప్రజల ఆందోళన

వేటపాలెం మే 16 మనసులో మాట.. వేటపాలెం మార్కెట్ సమీపంలో పైపులైన్ లీకేజీ.. తరచూ పునరావృతమవుతున్న సమస్యపై అధికారుల నిర్లక్ష్యమని స్థానికుల ఆవేదన బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా భారీగా మంచినీరు వృథాగా పొంగిపొర్లుతోంది. తీవ్రమైన ఎండలు, నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో విలువైన తాగునీరు ఈ విధంగా వృథా అవుతుండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సమస్య కొత్తది కాదని, తరచూ ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెడుతున్నారని, కొద్ది రోజులకే మళ్లీ పైపులైన్ లీకేజీ ఏర్పడుతోందని ఆరోపిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ ప్రాంతంలో మురుగు నీరు, చెత్త పేరుకుపోవడంతో అవి తాగునీటిలో కలిసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మార్కెట్ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, రోడ్డుపై నీరు నిల్వ ఉండటం వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఎండాకాలంలో ప్రతి నీటి బొట్టూ విలువైనదేనని, ఇలాంటి పరిస్థితుల్లో మంచినీరు వృథా కావడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టి ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి

ప్రత్తిపాటి శంకుస్థాపన

చిలకలూరిపేట మే 16 మనసులో మాట.. కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న పట్టణాభివృద్ధిలో భాగంగా శనివారం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పలు సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నా దేశం నా బాధ్యత నినాదాన్ని ఆచరణ సాధ్యం చేసే క్రమంలో ఎలక్ట్రికల్ స్కూటీపై పర్యటించిన ప్రత్తిపాటి.. పట్టణంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. 20కి.మీ పైగా స్కూటీపై తిరిగిన ప్రత్తిపాటి.. స్థానిక 7 వ వార్డులో బస్టాండ్ వద్ద రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్లు, నూతన తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే వార్డులో గుంటూరు ఆర్&బీ రోడ్డు అనుసంధానిస్తూ రూ.13 లక్షలతో వేయనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చివరిగా 11వ వార్డులో కబేళా వద్ద రూ.10 లక్షలతో వేయనున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులకు పట్టణాభివృద్ధిపై ప్రత్తిపాటి కీలక సూచనలు చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, సుభాని, మజీద్, బాజీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు , డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి మండలాలు డేంజర్ కేటగిరీ (41ఖీజ - 54ఖీజ)లో ఉండే అవకాశం ఉందన్నారు. అమృతలూరు, కారంచేడు, వేమూరు, పర్చూరు, చీరాల, బాపట్ల, నిజాంపట్నం తదితర మండలాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తగినంత నీరు తాగడం, తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు, కూలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించాలని సూచించారు.

మంత్రి డా.స్వామితో ప్రకాశం, నెల్లూరు టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు మర్యాదపూర్వక భేటీ

టంగుటూరు మే 16(మనసులోమాట).. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో.. ప్రకాశం, నెల్లూరు జిల్లాల టిడిపి జోనల్ కో ఆర్డినేటర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఒంగోలు టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులపై వీరు చర్చించారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం.. గౌరవం..!

ప్రజల భాగస్వామ్యంతోనే ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర - ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ రాజాబాబు

అద్దంకి మే 16 (మనసులో మాట).. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు గౌరవం కూడా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి సంతమాగులూరు మండలం సజ్జాపురంలో ' పల్లె నిద్ర'లో పాల్గొని స్వర్ణ గ్రామ సచివాలయంలో నిద్రించిన కలెక్టర్, శనివారం ఉదయం అదే గ్రామంలో నిర్వహించిన ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులతో కలిసి పారిశుధ్య పనుల్లో ఆయన భాగస్వామి అయ్యారు. అనంతరం చర్చి సెంటర్లో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ' కార్యక్రమాన్ని 17 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ' ప్లాస్టిక్ రహిత రాష్ట్రం ' అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ప్లాస్టిక్ ను, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని సూచించారు. పాత ప్లాస్టిక్, ఇనుము డబ్బాలను తీసుకుని, ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఇచ్చేందుకు ' స్వచ్ఛరథం ' ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీనిని వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకుంటామని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రజలతో ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

గ్రామంలో విస్తృత పర్యటన

పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన క్షేత్రస్థాయి సమస్యలను పరిశీలించేందుకు శనివారం వేకువజామునే సజ్జాపురంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.

స్థానిక రక్షిత త్రాగునీటి పథకాన్ని పరిశీలించి, నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నీటిలోని ఖనిజాల విశిష్టతను ప్రజలకు వివరించి, ప్రభుత్వం సరఫరా చేస్తున్న కొళాయి నీటినే తాగాలని ప్రజలకు సూచించారు. స్వయంగా కలెక్టరే నీటిని తాగి ప్రజలకు అవగాహన కల్పించారు.

స్థానిక స్మశానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ స్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, పక్కనే ఉన్న వాగు వలన ఇది ముంపునకు గురికాకుండా మట్టితో లెవలింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించి, తడి చెత్త - పొడి చెత్తను ఇళ్ల వద్దే వేరుచేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. గ్రామంలోని ' చెత్త నుంచి సంపద తయారీ కేంద్రా'న్ని ఆయన పరిశీలించారు. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించి విస్తృతంగా వినియోగంలోకి తేవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

కొన్ని సంవత్సరాలుగా కొండ దిగువ ప్రాంతంలో తాము పశువులను మేపుకుంటున్నామని, ఈ విషయంలో తమకు సహాయం చేయాలని స్థానికులు కోరగా... ఆ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆ మేరకు కాపరులు తమ పశువులను మేపుకునేందుకు అనుమతించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్సీ కాలనీలో సిమెంటు లింకు రోడ్లు కావాలని, స్థానిక ప్రాథమిక పాఠశాల గోడలకు గ్రిల్స్ ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరగా... ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డిఓ జాన్సన్, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు, డి.ఎం.హెచ్.వో. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

బాపట్ల మే 16 మనసులో మాట: బాపట్ల పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, బాపట్ల పట్టణంలోని 19వ వార్డు మార్కెట్ బజారులో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్వయంగా చేత్తో ఊడ్చి, చెత్తను తొలగించి స్థానికుల్లో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- బాపట్ల నియోజకవర్గాన్ని పచ్చదనం, పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. మార్కెట్ బజారు వంటి వ్యాపార ప్రాంతాల్లో చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా, మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ రహిత బాపట్ల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు, నిరంతర పారిశుధ్య పనుల పర్యవేక్షణకు మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమమ విజయవంతం కాదు. 'స్వచ్ఛ ఆంధ్ర' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మన ఇంటి బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, స్థానిక 19వ వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బీడు భూములన్ని సాగులోకి..

- మొదటి పేజీ తరువాయి ఏకమై శ్రమదానం చేస్తున్నారు. వర్షం కురిస్తే కాల్వలోకి వర్షం నీరు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసి పనులు చేపట్టారు.

ఉపాధి హామీతో: జలధార జల హారతి కార్యక్రమానికి ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం జోడించింది. దీంతో ఇసుకదర్శి గ్రామం నుంచి 25 మంది ముందుకు వచ్చి ఫీడర్ కాల్వ పనులు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేయూతనందించడంతో రైతులు ఉత్సాహంగా పనుల్లో నిమగ్నమయ్యారు. ఒక కిలోమీటర్ పొడవునా రెండున్నర మీటర్ల వెడల్పుతో ఫీడర్ కాల్వను పునరుద్ధరిస్తున్నారు. చిల్ల చెట్లు తొలగించడం, మేటవేసిన మట్టి పూడికతీత పనులు చేపట్టారు. కాల్వలో సజావుగా నీరు ప్రవహించేలా పునరుద్ధరణ పనులు చేస్తున్నారు.

కష్టాలు దాటి:సామాజిక ఫీల్డ్ ఛానల్ పునరుద్ధరణ పనులతో కష్టాలు తీరిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పునరుద్ధరణ పనులతో సుమారు 1,000ఘనపు మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వర్షం కురిస్తే ఆ జలాలు అత్యధికంగా ఆ కాల్వలోనే ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో పనులు చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు మరింత మెరుగుపడనున్నాయి. ప్రత్యక్షంగా ఆయకట్టు భూముల రైతులు 23 మంది లబ్ధి పొందనున్నారు. 50 ఎకరాల భూములు సాగులోకి రానున్నాయి. పరోక్షంగా మరికొన్ని పొలాలకు ప్రయోజనం కలగనుంది. సమీపంలోని బోర్ బావులన్ని రీఛార్జ్ కానున్నాయి. నీటి నిల్వ, వినియోగం మెరుగుపడి, సాగు నీటి కొరత తగ్గుతుంది. ఇప్పటివరకు బీడుగా ఉన్న భూములన్ని సాగులోకి రానున్నాయి. కాల్వ పక్కనే ఉండే భూములకు సాగునీటి కష్టాలు తీరుతాయి. ఆ భూములలో పంటల దిగుబడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

కెవిఆర్ కళాశాల

పూర్వ వైభవం వైపుఅడుగులు

నందిగామ మే 16 మనసులో మాట.. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కె.వి.ఆర్ కాలేజీ (కాకాని వెంకటరత్నం కళాశాల) 1968 నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గా అ డుసుమల్లి సూర్యనారాయణ రావు ఎమ్మెల్యే.సారథ్యంలో డాక్టర్ కాకులయ్య సెక్రటరీగా, కొంకిమళ్ళ వెంకటేశ్వరరావు కోశాధికారిగా అప్పటిలో ముత్యాల రాజావారు, వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్,మేడ వెంకటేశ్వర్లు 1972 నుండి పి యు సి,ప్లస్ గ్రూపులు, ఇంటర్ ఎంపీసీ, బైపిసి,హెచ్ఈసి,ఎం ఇ సి, సీ ఈ సి ఇంటర్ గ్రూపులు , బిఏ బీకాంలో మొదలు మొదలు పెట్టారు.1975 నుండి బీఎస్సీ, ఎంపీసీ,సిబిజెడ్లు మొదలు అప్పటినుండి 51 మంది టీచింగ్ స్టాఫ్ మరి 51 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేశారు ఈ కళాశాల నందు అప్పటినుండి ఎవరికైనా సీట్ కావాలన్నా కూడా చాలా సందర్భాల్లో రికమండేషన్ లెటర్లు కూడా తెచ్చి జాయిన్ అయినటువంటి సందర్భాలు ఎన్నో లెక్కలేన్నని ఉన్నాయని కళాశాలకు సంబంధించిన వారు తెలిపారు అయితే గత ప్రభుత్వం హయాంలో కొన్ని కళాశాలలో కొన్ని పాఠశాలలను రద్దు చేస్తున్నామని అన్నారు అటువంటి విషయంపై విద్యార్థినీ విద్యార్థులు అయోమయానికి గురై ప్రైవేటు కళాశాలలకు వెళ్లి జాయిన్ అయ్యారు చదువుకునే వారికి ఏ కళాశాల అయినా ఒకటే కెవిఆర్ కళాశాలలో చదివిన వారంఎంతోమంది లెక్కలేనంతమంది దేశ విదేశాల్లో కూడా ఉద్యోగాలు చేస్తున్నారు ఉన్నత ఉద్యోగాలలో ఎంతో మంది ఉన్నారు అటువంటి కళాశాలను విస్మరించకూడదు పూర్వ వైభవం తెప్పించుటకు కమిటీ వారు ప్రిన్సిపాల్ విపరీతంగా కృషి చేస్తున్నారు విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెరిగితే ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెంచుతామని ఇందు మూలముగా వారిమనసులో మాట తెలిపారు.

కొల్లూరు లో అదుపుతప్పి పంట కాలువలో పడ్డ లారీ

లే అవుట్ లకు అక్రమ ఇసుక తరలింపు ప్రమాదానికి కారణాలు

కొల్లూరు మే 16: (మనసులో మాట).. కొల్లూరు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురు లే అవుట్ లకు అక్రమంగా ప్లాట్లకు రాత్రిపూట ఇసుక బుసక ట్రాక్టర్లు మరియు లారీలతో తొలడంతో అదుపుతప్పి లారీ పంట కాలువలో పడిపోయిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పంట పొలాలను సైతం వెంచర్లుగా మార్చి లేఅవుట్లుగా వేస్తున్న భూ బకాసురులు సి ఆర్ డి ఏ అనుమతులు పొందకుండానే లే అవుట్ లో పని ప్రారంభం చేస్తున్న. బిల్డర్లు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అక్రమంగా ఇసుక బుసక బిల్లులు లేకుండా తరలిస్తున్న వారిపై మైనింగ్ మరియు స్థానిక పోలీసులు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత పంచాయతీ గ్రీన్ వారియర్ లకు సహకరించాలి

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హితవు

సింగరాయకొండ, మే 16, (మనసులో మాట).. కొండపి నియోజకవర్గం పాత సింగరాయకొండ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ప్రజా జీవనానికి, పర్యావరణానికి నేలకి హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడి మట్టిలో కలిసి పోయే లక్షణాలు ఉన్న మోదుగ వంటి ఆకులతో చేసిన ఉత్పత్తులు, కాగితపు ఉత్పత్తులు ఉపయోగించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రజలకు పిలుపు ఇచ్చారు. శనివారం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జయమ ణి,డి ఎల్ పి ఒ పద్మ, ప్రత్యేక అధికారి కళావతి పర్యవేక్షణ లో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాత సింగరాయకొండ పాఠశాల వద్ద నుండి చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని మంత్రి డోలా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో పాత వస్తువులు ఇచ్చి వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు ప్రజలకు అందజేశారు. ప్రజలలో ఇంకా అవగాహన పెరగాలని కోరారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరించడం, పారిశుధ్యం స్వచ్ఛత పరిశుభ్రత పై గృహిణులకు అవగాహన కల్పించారు.స్వచ్ఛ గ్రామం స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దుకోవడం లో ప్రజల సహకారం భాగస్వామ్యం ఉండాలని మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపు ఇచ్చారు. గ్రామం లోని ప్రధాన మాడ వీధుల్లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత

పై ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, అవగాహన కలిగి ఉండాలని ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులను ఉపయోగించడాన్ని ఆపివేయాలని కోరారు.ఈ సందర్భంగా ఒంగోలు ఆర్ డి ఒ చంద్ర శేఖర్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి ముప్పూరి వెంకటేశ్వర రావు, ప్రత్యేక అధికారి కళావతి,ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి పద్మ,తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్, ఎం డి ఓ జయమణి, ఇతర అధికారులు, ఎన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ఒంగోలు మే 16 (మనసులో మాట).. ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ లో మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తీసివేశారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు.పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, వస్త్ర సంచులు,

జనపనార సంచులు, కాగితపు సంచులు వంటి వాటిని ఉపయోగించాలని, ఒక్కసారి ఉపయోగించి పారేస్తున్న ప్లాస్టిక్ వస్తువులు ఏళ్ల పాటు ప్రకృతిలో కరుగకుండా ఉండి, మానవజాతికి, వన్యప్రాణులకు, మరియు సముద్ర జీవరాశికి ముప్పుగా మారుతున్నాయని, ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చు.

ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ

తెనాలి మే16(మనసులో మాట).. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలనీ మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిర్మూలన ప్రధానాంశంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు సానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ సిబ్బంది నగర్ దీపికలు మలేరియా విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్న ఈ ర్యాలీని అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు జండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా ఈ ర్యాలీ శివాజీ చౌక్ వరకు కొనసాగింది. శివాజీ చౌక్ లో

మానవహారం ఏర్పాటు చేసి అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలను అందరికీ వివరించాలని తెలిపారు. పూర్వకాలంలో మాదిరిగా బజారుకు వెళ్ళేటప్పుడు గుడ్డ సంచులు, బుట్టలు వగైరా తీసుకువెళ్లి నిత్యవసర వస్తువులను తెచ్చుకునే అలవాటు చేసుకోవాలని కోరారు ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లి భవిష్యత్ తరాలకు మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఎస్ బాబు మాట్లాడుతూ సింగిల్ యూజు ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని అన్నారు. నిషేధించబడిన కవర్లను విక్రయించిన, వినియోగించిన తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు...ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు పెరుగుతున్నాయని, ప్లాస్టిక్ వాడటం వలన వివిధ రకాల జబ్బులు వస్తున్నాయని, ప్లాస్టిక్ వినియోగంపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు గుమ్మడి ప్రసాద్ ,తిరుమల శెట్టి ప్రసాద్, అనుపమ, శ్రీనివాసరావు గ,మెప్మా సి.ఎం.ఎం. విజయ కుమారి,ఆర్పీలు,సి.ఓ లు,నగర దీపికలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు చేయూతనందిస్తాం

గుంటూరు మే 16 (మనసులో మాట) .. రాజధాని అమరావతిలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ పరంగా, జాతీయ సంస్థల పరంగా ,బ్యాంకుల పరంగా అన్ని విధాల చేయూత ఉంటుందని ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రవిశంకర్, తులసి గ్రూపు సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు, డైరెక్టర్ యోగేష్ ఎమ్మెల్యే గళ్ళ మాధవి వెల్లడించారు .పరిశ్రమల పురోభివృద్ధిపై రెండు రోజుల రాష్ట్ర సదస్సు, లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ కార్యాలయంలో ఆరంభమైంది. ఏపీ ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి రవిశంకర్ ,తులసి సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు ,డైరెక్టర్ యోగేష్ తో పాటు ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ఇతర వ్యాపార రంగ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర మధ్య చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి శాఖ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైనింగ్ సంస్థ, అలాగే వరల్డ్ బ్యాంక్ తదితర సంస్థల సమన్వయంతో, నిష్టాతులైన పారిశ్రామిక రంగ నిపుణులతో సదస్సు సాగింది. సదస్సు కు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల స్థాపకులు హాజరయ్యారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వాలు అందించే సాయాన్ని వివరించారు. బ్యాంకు నుండి రుణాలు పొందే విధానం తెలియజేశారు. అధునాతన టెక్నాలజీ ని ఎలా అందుబాటులోకి తీసుకోవాలో తెలియజేశారు. అలాగే పరిశ్రమల ప్యాకేజీ, విస్తరణకు అవసరమైన సలహా సూచనలు అందించారు. ఈ సందర్భంగా తులసి రామచంద్ర ప్రభు, యోగేష్, రవిశంకర్ , మాధవి మాట్లాడారు. ప్రతి ఇంట ఒక పారిశ్రామికవేత్తను రూపొందించాలని, కూటమి ప్రభుత్వ ఆశయ సాధన దిశగా అందరూ ముందుకు సాగాలన్నారు.

ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

ఒంగోలు మే 16 (మనసులో మాట).. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పి .రాజాబాబు ఆదేశాల ప్రకారం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక 16 వ డివిజన్ బాలాజీ నగర్ లోని యానాది కాలనీ లో ఏర్పాటుచేసిన కార్యక్రమము లో జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన రావు మాట్లాడుతూ ఏడిస్ దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తుందని మరియు ఈ దోమ పగలు మాత్రమే కుడుతుందని అందువలన గృహముల వద్ద దోమలు వృద్ధి పొందే ప్రదేశాలను నీటి నిల్వలను శుభ్రం చేసి వాటిపై మూతలు పెట్టడం ద్వారా పూల కుండీలు కూలర్లు టైర్లు వంటి చోట్ల నీ రు నిలవ లేకుండా చేయడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ వ్యాధి అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన నిమిత్తం ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చునని పేర్కొన్నారు. డాక్టర్ జి సాయి సంతోష్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణలో పరిసరాల పరిశుభ్రత ప్రధాన భూమిక వహిస్తుందని తద్వారా కీటక జనిత వ్యాధులనుండి ప్రజలు తమను తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ మరియు మానవహారం కార్యక్రమాలలో ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎ ఎం ఓ విజయ భాస్కర్ సబ్ యూనిట్ ఆఫీసర్లు పాతూరి శ్రీనివాసులు ఇండ్ల సాగర్ హెల్త్ సూపర్వైజర్ ఎం రాఘవేంద్రరావు హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్ల తో పాటు నగర పురపాలక మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమాధాన్ సమారోహ - 2026

సత్తెనపల్లి మే 16 (మనసులో మాట).. సమాధాన్ సమరోహ - 2026 లో భాగంగా సుప్రీంకోర్టులో ఆగస్టు 21, 22, 23 తేదీలలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ జియావుద్దిన్ తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని ఏరియా వైద్యశాల సమీపంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పలువురు బాటసారులు, చిరు వ్యాపారులతో మాట్లాడారు. తదనంతరం స్థానిక సబ్ జైల్ ను సందర్శించి, ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న వ్యత్యాలను కక్షిదారులు పరిష్కరించుకోవాలని సూచించారు ఫిర్యాదిదారులు కక్షిదారులు సుప్రీంకోర్టు వారి అంగీకారంతో వారివారి, న్యాయవాదులతో జిల్లాలోనే వర్చువల్ గా హాజరు కావచ్చు అన్నారు.రాజీమార్గం ద్వారా తమ వ్యాజ్యాలను పరిష్కరించుకోవడానికి ఇష్టపడితే తమ కేసులను పరిశీలన కోసం నిర్దేశించిన, గూగుల్ ఫోరంల ద్వారా వారి అంగీకారాన్ని ఈనెల 31వ తేదీ లోగా సమర్పించాలని సూచించారు. కేసుల పరిష్కారంలో సందేహాలు ఉన్నట్లయితే 15100 ద్వారా సంప్రదించాలని సూచించారు. పట్టణ సిఐ నరహరి నాగ మల్లేశ్వరరావు, న్యాయ వాది బి.యల్.కోటేశ్వర రావు, పారా లీగల్ వాలంటీర్లు షేక్ సుభాని, అట్లూరి జ్యోతి ,బాబు రాజేంద్ర జయన్ ప్రసాద్, టి.గోపయ్య మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

శనీశ్వర జయంతిలో కన్నా

సత్తెనపల్లి,మే 16 (మనసులో మాట): సత్తెనపల్లి పట్టణం అచ్చంపేట రోడ్డులో గల శివాలయం నందు శనీశ్వర జయంతి సందర్భంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలాహలంగా శ్రీ రేణుకా అంకమ్మ తల్లి కొలుపులు

-పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

సత్తెనపల్లి రూరల్,మే 16(మనసులో మాట): సత్తెనపల్లి రూరల్ మండలం గుజ్జర్లపూడి గ్రామంలో శ్రీ రేణుక అంకమ్మ తల్లి కొలుపుల కార్యక్రమం కోలాహలంగా, కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

40 కోట్లతో చేపట్టిన నీటి సరఫరాపనులోనూ పరిశీలించిన మంత్రి సోదరులు శివప్రసాద్

రేపల్లె మే 16 మనసులోమాట.. రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఇంజనీర్-ఇన్-చీఫ్ శ్రీ ఎం. ప్రభాకరరావు రేపల్లె పురపాలక సంఘాన్ని సందర్శించి రూ.40 కోట్ల వ్యయంతో అమృత్ 2.0 పథకం క్రింద చేపడుతున్న నీటి సరఫరా అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత్ 2.0 క్రింద జరుగుతున్న వివిధ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించి, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలనిసూచించారు.రేపల్లె పట్టణ ప్రజల భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత నూతన ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం కొరకు గుర్తించిన సుమారు 100 ఎకరాల స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థల అనుకూలత, సాంకేతిక అంశాలు మరియు భవిష్యత్ అవసరాలపై సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా శ్రీ ఎం. ప్రభాకరరావు మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం ద్వారా రేపల్లె పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు , పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణం తగ్గించాలి: సిపిఐ డిమాండ్

చిలకలూరిపేట మే 16 మనసులో మాట కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్రం ధరలు పెంచి ప్రజలను వంచించిందని మండిపడ్డారు. గ్యాస్, చమురు ధరల పెంపు వల్ల రవాణా రంగంపై భారం పడి, నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరుగుతాయని.. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు, హోటల్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికే మద్దతు ధర లేక నష్టపోతున్న రైతాంగంపై ఈ ధరల పెంపు అదనపు భారంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధరలు తగ్గించేలా చూడాలని, లేనిపక్షంలో ప్రభుత్వమే సబ్సిడీ భరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, సిపిఐ పట్టణ కార్యదర్శి నిర్మల, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బొంత ధనరాజు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కె. మల్లికార్జున్ తదితరులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంట్రాక్ట్ కార్మికులవేతనాల కోసం ధర్నా కొనసాగింపు

ఇబ్రహీంపట్నం మే 16 మనసులో మాట.. వేతనాలు చెల్లించాలని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆందోళన డాక్టర్. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నందు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు ఈ నెల 16వ తేదీ వచ్చినప్పటికీ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేజ్-4 పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. గత పది రోజులుగా వేతనాల విషయమై పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి చర్చించినప్పటికీ "ఈరోజు వేస్తాం, రేపు వేస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. దీంతో కార్మికులు ధర్నాకు దిగినట్లు తెలిపారు. ధర్నా యా సి (అడ్మిన్) అక్కడికి చేరుకుని కార్మిక నాయకులతో మాట్లాడి "ఈరోజే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని, ధర్నా విరమించాలి" అని కోరారు. అయితే కార్మిక నాయకులు "మాకు వేతనాలు జమ అయితేనే ధర్నా విరమిస్తాం" అని స్పష్టం చేశారు. అనంతరం యస్. సి (అడ్మిన్) కాంట్రాక్టర్‌తో మాట్లాడతామని చెప్పి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12:30 గంటలలోపు వేతనాలు చెల్లిస్తామని చెప్పిన కాంట్రాక్టర్ ప్రతినిధులు ఫోన్ కూడా ఎత్తకపోవడంతో, జీతాలు పూర్తిగా చెల్లించే వరకు ధర్నా కొనసాగిస్తామని కార్మికులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్ర కుమార్ దర్శనపు, ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకునూరి రత్నశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్, సెక్రటరీ సురేంద్ర రాజు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ మల్లికార్జునరావు, రాఘవేంద్రరావు,టి యన్ కే యు సి నాయకులు జమ్ముల శ్రీనివాసరావు, బొర్రా ప్రవీణ్, బాడిశ కోటేశ్వరరావు, సింహాచలం, అప్పారావు, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

జనగణన నమోదు వేగవంతం చేయాలి

– మున్సిపల్ కమిషనర్

తెనాలి మే16(మనసులో మాట).. జనగణనను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు సూచించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు పట్టణం లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న జనగణన నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి సమాచారం, సరైన వివరాలతో కూడిన జన గణనను చేయాలని సూచించారు. జనగణన నమోదును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు జరిగిన నమోదు వివరాలను ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమాచార ఇవ్వాలన్నారు. అసిస్టెంట్ చార్జి ఆఫీసర్ వాణి, అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమోదుగుపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి

వత్సవాయి మే 16 మనసులో మాట..వత్సవాయి మండలం పెద్ద మోదుగు పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ గాపనిచేస్తున్న. బి.నరసింహారావు కి ఒక్కసారిగా గుండెపోటు రావటంతో కుప్పకూలి పోయాడు. విధుల్లో భాగంగా అధికార ఆదేశాలు మేరకు యాప్ లో ఫోటోలు తీస్తుండగా ఒక్కసారి గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన అక్కడ ఉపాధి హామీ పనిచేసే వారు నరసింహారావుని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందారు అని డాక్టర్లు నిద్దారించారు.

వేసవి గ్రంథాలయంలో క్లాసులు

మైలవరం మే 16 మనసులో మాట.. 16.05.2026న మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించడం, కథల పుస్తకాలు చెప్పించడం జరిగినది. తదుపరి మైలవరం గవర్నమెంట్ బాలికల హైస్కూల్ టీచర్ పి.స్నేహలత గారు విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీష్ లో ఆర్టికల్స్, ప్రజెంటేషన్, ప్రిపరేషన ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగినది. తదుపరి విద్యార్థిని,విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలు మరియు వాటి వల్ల కలుగు ఉపయోగాలు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగినది. అనంతరం విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ చెస్,క్యారమ్స్, లూడో, ఆటలు ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కథలు చెప్పడం అనేది మనిషి ఆలోచనలను అనుభవాలను

ఇతరులకు పంచే ఒక అద్భుతమైన కళ

యడ్లపాడు మే 16 మనసులో మాట.. బాసట సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఎడ్లపాడు లింగారావుపాలెం గ్రామాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో ఆహ్లాదంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుగుతున్నాయి. వేసవి శిక్షణ శిబిరాల లో భాగంగా కథలు చెప్పడం రాయించడం కార్యక్రమాని కి బాలల మేధో వికాసానికి పునాది లాంటివాడు – బాల సాహిత్యపు బుచ్చిబాబు విచ్చేసి కథలు చెప్పడం, రాయించడం లో ని కొన్ని మేళ్ళు కువలను విద్యార్థినీవిద్యార్థులకు తెలియజేశారు. అనంతరం దార్ల బుచ్చిబాబు మాట్లాడుతూ కథలు చెప్పడం అనేది మనిషి ఆలోచనలను, అనుభవాలను ఇతరులకు ఆసక్తికరంగా పంచే ఒక అద్భుతమైన కళ. దీన్ని అలవర్చుకోవడం ద్వారా మీ సృజనాత్మకతను పెంపొందించు కోవచ్చు అని అన్నారు.

కథ చెప్పడంలో ముఖ్యమైన అంశాలు:

కథలో ముఖ్యమైన పాత్రల నేపథ్యం, వాటి లక్షణాలను స్పష్టంగా వివరించాలి. కథ ఎక్కడ, ఎప్పుడు జరుగుతుందో ఊహకు అందేలా చెప్పాలి. కథలో ఏదైనా ఒక సమస్య లేదా సస్పెన్స్ ఉండాలి, అప్పుడే శ్రోతలకు ఆసక్తి పెరుగుతుందని అన్నారు. కథను రాయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెపుతు కథను ఆసక్తికరమైన ప్రశ్నతో, ఒక సంఘటనతో లేదా పాత్రల సంభాషణతో మొదలుపెట్టాలి. పాత్రలతో మాట్లాడించడం ద్వారా కథకు జీవం వస్తుంది. కథ ముగింపు ఆకట్టుకునేలా, ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చేలా ఉండాలి అని అన్నారు. రచనా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి కొన్ని చిట్కాలు వివరించారు. ప్రతిరోజూ చిన్న సంఘటనలను లేదా మీ ఆలోచనలను రాయడం ప్రాక్టీస్ చేయండి. ఇతర రచయితల కథలు ఎక్కువగా చదవడం వల్ల కొత్త ఆలోచనలు, పదజాలం అందుతాయి. కథ రాశాక, ఒకటికి రెండుసార్లు చదువుకొని అనవసరమైన వ్యాఖ్యలను తొలగించి సరళమైన భాషను ఉపయోగించాలని తెలియజేశారు. అనంతరం బాసట కమిటీ సభ్యులు బొచ్చు రాజేష్ దార్ల బుచ్చి బాబును శాలువాతో సత్కరించి మెమోట్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బాసట కమిటీ అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, కమిటీ సభ్యులు చెరుకూరి సృజన, చెన్నుపాటి హనుమంతరావు, ముత్తవరపు విజయ్, ముత్తవరపు రవీంద్ర, నంబూరి శివరామకృష్ణ, కోయ రామోజీ, రావూరి సురేష్, తోకల మధు, బాసట విద్యా కమిటీ కన్వీనర్ కల్లూరి వాసు, వేసవి శిక్షణ శిబిరం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగామలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

సత్తెనపల్లి మే 16 (మనసులో మాట).. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రీన్ ఎంటర్ప్రైన్యూర్స్ ఆఫ్ ఆంధ్ర అనే థీమ్ తో మే నెల కు సంబంధించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పల్నాడు జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి నాగేశ్వర్ నాయక్ వెల్లడించారు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, హరితరాయబారులను గ్రీన్ ఎంటర్ప్రైజెస్ వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యర్థ పదార్థాల నిర్వహణకు రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ సెంటర్స్ ను బలోపేతం చేసి వాటికి మార్కెట్ లింకేజీలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడాలంటే ప్రధానంగా ఇంటి వద్దనే పొడి చెత్త, తడి చెత్తను వేరు చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

తడి చెత్తను ఇళ్ల వద్దకు వచ్చే హరిత రాయబారులకు ఇవ్వాలని, మిగిలిన పొడి చెత్తను నిల్వ ఉంచి ఆయా గ్రామాల్లో పర్యటించే స్వచ్ఛరథంకు ఇచ్చి దాని విలువకు సరిపడా సరుకులను ఉచితంగా పొందవచ్చని, లేదా పొడి చెత్త విలువకు సమానమైన డబ్బును తీసుకోవచ్చని డిపిఓ పేర్కొన్నారు. వేస్ట్ టు వెల్త్ కార్యక్రమంలో భాగంగా దీనిని అమలు చేయాలని డిపిఓ సూచించారు.

ఇళ్ల నుండి సేకరించిన తడి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి అక్కడ వర్మి కంపోస్టు తయారు చేయాలని డిపిఓ పేర్కొన్నారు.

గ్రామాలలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన జరగాలని డిపిఓ ఆకాంక్షించారు. దీనికిగాను గ్రామాలలో బర్తన్ (వంట పాత్రలు)బ్యాంక్ లను స్థాపించాలని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారిచే డిపిఓ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, ఎం ఎస్ జీ వో కిషోర్ బాబు, జూనియర్ అసిస్టెంట్ విజయ్ సుందర్ దాస్, నందిగామ ఇంచార్జ్ పంచాయతీ అభివృద్ధి అధికారి సీ హెచ్ శ్రీనివాసరావు, సత్తెనపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, నందిగామ నాయకులు తాతినేని సాంబశివరావు, మాజీ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, అసిస్ట్ ట్రైనర్ చెంబేటి బోల్లయ్య, మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, స్వయం సహాయక బృందాల సభ్యులు, వివో లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, ఆషా వర్కర్లు, స్థానిక నాయకులు , హరిత రాయబారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం డిపిఓ నాగేశ్వర్ నాయక్ సత్తెనపల్లి మండలంలోని ఫణిదం ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న న్యూట్రి గార్డెన్ ఏర్పాట్లను ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక నాయకులు మరియు పీహెచ్సీ వైద్యులతో కలిసి పర్యవేక్షించారు.

ఆకాశానికి ఎగబాకుతున్న పెట్రోల్,డీజిల్ ధరలు

- బొగ్గవరపు నాగరాజు

కారంపూడి,మే 15, (పల్నాడు జిల్లా,) మనసులో మాట :- కేంద్ర ప్రభుత్వం ఇందన చార్జీలను పెంచి మరొకసారి మధ్య తరగతి, సామాన్య ప్రజల పై భారాన్ని మోపిందని, ఇప్పటికే అన్ని వస్తువులను అధిక రేట్లతో కొనుగోలు చేసుకుంటూ సతమతమవుతున్న పేద ప్రజానీకానికి మరోసారి పెను భారాన్ని మోపారని కారంపూడి మండలం వైయస్సార్సీపి నాయకులు బొగ్గవరపు నాగరాజు విమర్శించారు. 2014 సంవత్సరానికి ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ రేట్లను 72 రూపాయల నుండి 78 రూపాయల మధ్యలో మాత్రమే ఉంచగలిగిందని, 2014 తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి పెట్రోల్ డీజిల్ లకు నిచ్చెనలు వేసి 2026 మే నాటికి 113 రూపాయల 69 పైసలకు చేర్చారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏదైనా గాని పెరగటమే గాని తగ్గటం అనేది లేదని అన్నారు. ఉదాహరణకు ప్రపంచం మొత్తం కరోనా సమయంలో లాక్ డౌన్ ప్రకటించి, మనుషులే బయట తిరగలేని పరిస్థితుల్లో ఉన్న సమయంలో కూడా పెట్రోల్ డీజిల్ రేట్లు 114 రూపాయలను యధాతధంగా నడిపించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వనికే చెల్లిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల కొరకు ప్రజలపై అతి ప్రేమను వలకబోస్తూ కొంచెం కొంచెంగా తగ్గించి 110 రూపాయల వద్ద స్థిరంగా ఉంచారన్నారు. మరలా ఇప్పుడు ఒకేసారి లీటర్ పెట్రోల్ కు మూడు రూపాయలను డీజిల్ పై రెండు రూపాయలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరలా అదే స్థాయిలో లీటర్ పెట్రోల్ ధరను 114 రూపాయల వరకు తీసుకువచ్చిందని విమర్శించారు. రెండు నెలల క్రితమే పెంచుదామనుకున్నా,ఐదు రాష్ట్రాల ఎన్నికలలో ఆ ప్రభావం చూపిస్తుందని భయంతో ఆగిన కేంద్ర ప్రభుత్వం, ఆ ఎన్నికలు అయిపోయిన తరువాత , ఇప్పుడు తమ ప్రతాపాన్ని చూపిస్తూ దేశం మొత్తం రెండు రూపాయల పెంచుతున్నామని చెబుతూ, ఆంధ్రప్రదేశ్లో మాత్రం మూడు రూపాయల 69 పైసలు పెంచి ఆంధ్రప్రదేశ్ పై తమకున్న ద్వేషాన్ని తెలియజేసుకున్నారని ఘాటుగా విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత 2000 రూపాయలు రద్దని, జీఎస్టీ అని చిన్నాచితక వ్యాపార రంగాలను, చిన్న, చిన్న పరిశ్రమలను మూతపడే విధంగా చేశారని, 2016 నోట్ల రద్దు నుండి ఇప్పటివరకు దేశం కోలుకోలేదని, ప్రజలు ఆర్థికంగా చితికి పోయి, వారి జీవన విధానం తారుమారై సతమతమవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క పెట్రోల్, డీజిల్ రేట్లు మాత్రమే పెంచామన్నట్లుగా చెబుతున్నారని, అలా అనుకుంటే పొరపాటని, దాని ప్రభావం వలన నిత్యవసరాలు సరుకులైన కూరగాయలు, పండ్లు , పాలు ఇంకా ఇతర వస్తువుల పైన పడుతుందని, దాని వలన సామాన్య మానవులు ఇంకా ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని పెంచిన ఇంధన చార్జీలను తగ్గించవలసినదిగా కోరారు. లేదంటే సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆగ్రహాన్ని చూడవలసి వస్తుందని హెచ్చరించారు.

ఇంధన పొదుపుతో మహానాడు రాజకీయాల్లో టిడిపి కొత్త ట్రెండ్

"సంక్షేమం + అభివృద్ధి" ద్విచక్రంతో ప్రజల్లోకి వెళ్లాలి : దేవినేని ఉమా

అమరావతి మే 16 మనసులో మాట.. ఇంధన పొదుపు చర్యలకు ప్రాధాన్యత ఇస్తూ తెలుగుదేశం పార్టీ మహానాడును ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించడం భారత రాజకీయాల్లో కొత్త ట్రెండ్‌కు నాంది పలుకుతోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సూచించిన ఇంధన పొదుపు, ఖర్చుల నియంత్రణ చర్యలను ఆచరణలో అమలు చేస్తూ టిడిపి వినూత్న నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు.

శనివారం మంగళగిరి కేంద్ర టిడిపి కార్యాలయంలో జరిగిన యూనిట్, క్లస్టర్ ఇంచార్జిల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. "ప్రజల విశ్వాసమే పార్టీకి అసలైన బలం" అని పేర్కొంటూ, ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేసిన మేలు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

సూపర్ సిక్స్ హామీలతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా అంతకంటే ఎక్కువ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని దేవినేని ఉమా వివరించారు. మహిళలు, యువత, రైతులు, ఉద్యోగులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను స్పష్టంగా ప్రజలకు వివరించాలని సూచించారు.

పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా, డిజిటల్ వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వ పనితీరును వాస్తవాలతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశను నిర్దేశించే వేదికగా నిలవబోతుందని పేర్కొన్నారు.

ఇంధన పొదుపు, సమయ నిర్వహణ, సాంకేతిక వినియోగం కలగలిపిన హైబ్రిడ్ మహానాడు నిర్వహణతో దేశ రాజకీయాల్లో టిడిపి మరోసారి ఆదర్శంగా నిలుస్తోందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

స్వచ్ఛ పరిటాల గ్రామపంచాయతీ

కంచికచర్ల మే 16 మనసులో మాట.. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ షా పరిటాల గ్రామాన్ని సందర్శించారు . పరిటాల గ్రామపంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. షెడ్డు ఆవరణలో మొక్కను నాటారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్వచ్ఛరథం పనితీరును పరిశీలించారు. ఇంకుడు గుంతలు ఎంత ముఖ్యమో దాని ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంకుడు గుంతకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ పరిటాల గ్రామాన్ని నందిగామ నియోజకవర్గంలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తయారు చేయాలనే సంకల్పాన్ని గౌరవ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తీసుకున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. శానిటేషన్ వర్కర్లకు సన్మానం చేసి నిత్యవసరాలు ఉచితముగా పంపిణీ చేశారు. వారికి ఏకరూప దుస్తులు అందజేశారు. పరిటాల పంచాయతీ ఆధ్వర్యంలో నడుపుపడుచున్న స్వచ్ఛ సంపద షెడ్డును ఈరోజు నుండి గ్రామంలోని డ్వాక్రా సంఘానికి అప్పగిస్తూ అగ్రిమెంట్ కాగితాలను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఇంటి ఆవరణలో కంపోస్టు తయారుచేసి కూరగాయల పెంపకం చేస్తున్న మహిళలను గుర్తించి వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్ ,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య డి డి ఓ లక్ష్మీ కుమారి వెలుగు పిడి , ఎంపీడీవో , తహసిల్దార్ , డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ మరియు వివిధ శాఖల సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

బిల్డర్అసోసియేషన్ ప్రాపర్టీ షో కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ సత్య

టంగుటూరు, మే 16, (మనసులొమాట).. శనివారం ఒంగోలు నగరంలోని ఏ1 ఫంక్షన్ హాల్ నందు ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ వారి(సిఆర్ ఇడిఎఐ)ప్రాపర్టీ షో కార్యక్రమంలో పాల్గొని , వివిధ బిల్డర్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ & జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ దామచర్ల సత్య.

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రేపల్లె మే 16 మనసులోమాట.. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్డిఓ శ్రీదేవి అన్నారు శనివారం పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రేపల్లె పట్టణంలో శుభ్రత మరియు పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మరియు డిప్యూటీ తాసిల్దార్నిరంజన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొని పట్టణంలో పరిశుభ్రత పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ మరియు ప్రజల్లో అవగాహ న పెంపొందించుటకు చర్యలు చేపటేరు అధికారులు ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచి, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

రాహు కేతు పూజలకు పోటెత్తిన భక్తులు

పెదకాకాని, మే 16. మనసులో మాట: పెదకాకాని శివాలయంలో అమావాస్య శనివారము సందర్భంగా ఆలయంలో రాహు కేతు పూజలు భక్తులు అధిక సంఖ్యలో రాహు కేతు పూజలు జరిపించుకున్నారు. తెల్లవారుజాము గం.4 నుండి నుంచి మధ్యాహ్నం గం.11:30 వరకు 1197 టికెట్లు భక్తులకు విక్రయించినట్లు ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రావు తెలిపారు. రాహు కేతు పూజల ద్వారా రూ. 5,98,500/-లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు. రాహు కేతు పూజలు ఇతర సేవలు కలిపి రూ. 7,00,000/-లు ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.

జాతీయ స్థాయి నాటక పోటీలు ప్రారంభం

ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట మే 16 మనసులో మాట.. పర్చూరు నియోజకవర్గంలోని వీరన్నపాలెం గ్రామంలో కళానికేతన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 9వ జాతీయ స్థాయి సాంఘిక నాటకపోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న ముత్తవరపు సురేష్‌కు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా "కళావిభూషణ్" అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.అనంతరం మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వీరన్నపాలెం విద్యా, వ్యాపార, కళా రంగాల్లో ఎంతో చైతన్యవంతమైన గ్రామమని కొనియాడారు. వలసల కారణంగా దూరమైన బంధుమిత్రులందరినీ ఇలాంటి కళాపరిషత్ కార్యక్రమాలు ఒకచోటకు చేర్చి, గ్రామంలో పండుగ వాతావరణా న్ని నింపుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. సామాజిక రుగ్మతలపై నాటికల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్న కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొల్లా సుభాష్, యార్లగడ్డ రఘు బాబు, యార్లగడ్డ రజిని, కళాపరిషత్ అధ్యక్షులు యమున కుమా ర్, గోరంట్ల రాంబాబు, మండెపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు

అందించడమే ధ్యేయం

- సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్

ఒంగోలు మే 16 (మనసులో మాట).. ఒంగోలు అంబేద్కర్ భవనంలో ప్రకాశం, మార్కాపురం జిల్లాల హెచ్.డబ్ల్యూ.ఓ లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం కలెక్టర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు ఆర్.డబ్ల్యూ.ఎస్ ఆధ్వర్యంలో ఫీల్డ్ టెస్ట్ కిట్లపై ప్రత్యక్ష అవగాహన. ప్రతి హాస్టల్‌కు కిట్ పంపిణీ.. ప్రతినెలా నీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరి: డిప్యూటీ డైరెక్టర్ ఆదేశం. ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులందరికీ ఎలాంటి కలుషితం లేని, ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఆశయమని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్‌లిలి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ప్రత్యేక ఆదేశాల మేరకు, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం సౌజన్యంతో శనివారం ఒంగోలు లోని అంబేద్కర్ భవనంలో రెండు జిల్లాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు మంచినీటి నాణ్యత పరీక్షలుఫీల్డ్ టెస్ట్ కిట్ పై ఒకరోజు ముమ్మరశిక్షణా అవగాహనసదస్సు నిర్వహించారు.

శిక్షణ ఇచ్చిన ఆర్.డబ్ల్యూ.ఎస్ బృందం

ఈ సదస్సులో డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ సుభాషిణిలి మరియు ల్యాబ్ సిబ్బంది లివిస్. శైలజ, సురేంద్ర హాస్టల్ అధికారులకు ఫీల్డ్ టెస్ట్ కిట్లను ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్‌గా వివరించారు. నీటిలోని క్లోరైడ్, ఫ్లోరైడ్, ఇనుము నైట్రేట్ లవణాల శాతాన్ని మరియు నీటి గట్టిదనాన్ని, పి.హెచ్ విలువలను ఎలా గుర్తించాలో, బ్లీచింగ్ పౌడర్ కలపాల్సిన మోతాదులను క్షుణ్ణంగా నేర్పించారు. ఈ అత్యంత ప్రాధాన్యత కలిగిన అవగాహన సదస్సులో ఒంగోలు ఏఎస్డబ్ల్యూఓ రబియా, అద్దంకి ఏఎస్డబ్ల్యూఓ స్వరూప, దర్శి ఏఎస్డబ్ల్యూఓ, కనిగిరి అసిస్టెంట్ డైరెక్టర్ ఆది లక్ష్మి, శివనాయక్, కొండపి ఏఎస్డబ్ల్యూఓ జాన్ ప్రసాద్, బేస్తవారిపేట ఏఎస్డబ్ల్యూఓ రామకృష్ణారెడ్డి మరియు ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారుల అందరూ పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ శిక్షణ మరియు కిట్ల పంపిణీ తమకు విద్యార్థుల ఆరోగ్య రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

ఇంధన భద్రతతో పర్యావరణంతో పాటు.. ప్రజారోగ్యానికి మేలు

-ప్లాస్టిక్ వాడకంతో చేజేతులా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్నట్టే

-'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో ప్రజలు, వ్యాపారులకు ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించిన ప్రత్తిపాటి

-ఇంధన పొదుపులో భాగంగా 20 కి.మీ మేర ఎలక్ట్రికల్ స్కూటీపై ప్రయాణించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట మే 16 మనసులో మాట .. దేశ ఆర్థిక భద్రత.. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ప్రధాన నాయకులందరూ పొదుపు చర్యల్లో భాగస్వాములు అవుతున్నారని, వారి ఆలోచనల గొప్పతనం, ఇప్పుడు తెలియకపోయినా భవిష్యత్ లో ఊహించని ఉత్తమ ఫలితాలు అందిస్తుందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శనివారం ఆయన పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధన భద్రతలో భాగంగా తన నివాసం నుంచి ఎలక్ట్రికల్ స్కూటీపై కార్యక్రమానికి బయలుదేరిన ప్రత్తిపాటి..దాదాపు 20 కి.మీ.లకు పైగా ప్రయాణించి, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు.అనంతరం స్థానిక రైతుబజార్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్రలో పాల్గొని, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

వర్చువల్ మహానాడు.. సమయోచిత నిర్ణయం

ప్రస్తుతం యావత్ దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ.. టీడీపీకి ప్రతిష్ఠాత్మక కార్యక్రమం.. గొప్ప పసుపు పండుగ అయిన మహానాడు నిర్వహణ విషయంలో అధినాయకత్వం సమయోచిత నిర్ణయం తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహణతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మంచి అవకాశం దొరుకుతుందన్నారు. గతంలో కరోనా సమయంలో ఇదే విధంగా నిర్వహించిన వర్చువల్ మహానాడు విజయవంతమైన విషయాన్ని ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఖర్చు, వనరులు తగ్గడంతో పాటు.. పొదుపు సొమ్ముతో భవిష్యత్ లో కార్యకర్తలకు అదనపు మేలు కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాయలసీమను.. చంద్రబాబు 'రాయల్' సీమను చేశారు.

దేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతాల్లో ఒకటైన మన రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు నిజంగా రాయల్ సీమగా మార్చారని, ఆయన నాయకత్వబలం, సంకల్పంతో పాటు, యువనేత లోకేశ్ ఐడీయాలజీతో సీమలో కనివినీ ఎరుగని అభివృద్ధిని చూస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో కియా పరిశ్రమను తీసుకొచ్చిన చంద్రబాబు.... తాజాగా కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్ డీవో సహకారంతో ఫైటర్ జెట్స్ తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. సమర్థుడైన నాయకుడు గొప్పగొప్ప పరిశ్రమలు,ప్రాజెక్టులు తీసుకొస్తున్నందునే రాయలసీమను ఇకపై 'రాయల్' సీమగా చూడబోతున్నామన్నారు. ప్రపంచమంతా లే ఆఫ్ ల సంక్షోభంతో ఉద్యోగులు, నిరుద్యోగ యువత బెంబేలెత్తుతుంటే, రాష్ట్ర యువత మాత్రం చంద్రబాబు, లోకేశ్ లపై ఉన్న నమ్మకం, భరోసాతో గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు.

ప్లాస్టిక్ వాడకంతో ప్రజలకు పెను ప్రమాదాలు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. ప్రజల ఆరోగ్యంతో పాటు.. పర్యావరణ హితాన్ని కాంక్షించే గొప్ప అంశమని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నామన్నారు. స్థానిక రైతు బజార్ లోని వర్తకులు, వినియోగదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి. ప్లాస్టిక్ వినియోగించబోమని వారితో ప్రతిజ్ఞ చేయించి, దాన్ని వినియోగిస్తే చేజేతులా అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమేని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భూమితో పాటు...సకల జీవరాశులకు పొంచి ఉన్న పెను ప్రమాదాల్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో కాటన్, జ్యూట్ బ్యాగులు, సంచులు వినియోగించాలన్నారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేలా వినియోగదారుల్ని ప్రోత్సహించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, తుపాకుల అప్పారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

- జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మువ్వా ఏసుబాబు

తెనాలి మే16(మనసులో మాట).. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పరిష్కరించుకొని భారతదేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పట్టణంలో పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జెండా ఊపి ర్యాలీని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మువ్వ ఏసుబాబు ప్రారంభించారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా 2016 నుంచి ప్రత్యేక మే 16వ తేదీన జరుగుతుందని ఈ సంవత్సరము 11వ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డెంగ్యూ వ్యాధికారక దోమ కుట్టుట వలన ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని కనుక ప్రజలు దోమ కాటుకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా డెంగ్యూ వ్యాధిలో అధిక జ్వరము కనుగుడ్లు నొప్పి, కండరాల నొప్పులు శరీరంపై దద్దుర్లు కొన్ని సందర్భాలలో రక్తస్రావం కూడా జరగవచ్చునని తెలిపారు. అనంతరము తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నిల్వ నీటిలలో దోమలు ఉండటం ద్వారా సుమారు ప్రతిసారి 150 నుంచి 200 గుడ్లు పెడతాయని ఈ గుడ్లు ఎనిమిది నుంచి పది రోజులలో పెద్ద దోమలుగా మారి గాలిలోకి వ్యాపించుట ద్వారా వ్యాధులను ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందడానికి కారణం అవుతున్నాయని,నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమ యొక్క పుట్టుకుని ఆప వచ్చును అని తద్వారా దోమల ద్వారా వ్యాపించి అన్ని వ్యాధులను అరికట్టడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని ఇందులో ప్రజల బాగా స్వామ్యం కావాలని కోరారు.

అనంతరము శివాజీ చౌక్ దగ్గర యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మానవహారంతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఎంవో శ్యాము, ఎస్ హెచ్ఐ జి.రవికుమార్,మెప్మా శానిటరీ, నగర దీపికలు ,మలేరియా, పైలేరియా సిబ్బంది టీబి సూపర్వైజర్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం ను పురస్కరించుకొని కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య కేంద్ర ఆరోగ్య సిబ్బందితో కలిసి డెంగ్యూదినోత్సవం పై ర్యాలీ,ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ చెన్నంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వైరస్ వల్ల వస్తుందని ఒకరి నుంచి ఒకరికి ఆడ ఏడీస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందని తెలిపారు. కనక ప్రజలు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని శుక్రవారంను పొడి దినముగా పాటించాలని కోరారు.దోమతెరలు వాడుట పూర్తి వస్త్రదారణ ధరించాలని తెలిపారు .అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలతో కలిపి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చెన్నం శెట్టి సుబ్బారావు, డాక్టర్ ఖ.దిలీప్ కుమార్ పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మి ప్రసన్న ,ఆరోగ్య విస్తరణ అధికారి ముల్లంగిరాజయ్య, పర్యవేక్షకులు వెంకటరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకురాలు వంగర ఝాన్సీ రాణి,ఆరోగ్య కార్యకర్త సుదర్శన, ఆంజనేయశాస్త్రి, విలేజి హెల్త్ సెక్రెటరీలు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.